Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

హైదరాబాద్ ఆదివారం 30.03.2025




పాఠకులకు ప్రకటన కర్తలకు
ఉగాది శుభాకాంక్షలు
పండుగ సందర్భంగా ఆదివారం
మా కార్యానికి సెలవు, సోమవారం సంచిక
వెలువడదు పునర్దర్శనం మంగళవారం
ఉల్లోజు శ్రీనివాస్ మేనేజింగ్ డైరెక్టర్




# స్వస్తిశ్రీ చాంద్రమాన విశ్వాస నామ సంవత్సర ద్వాదశ రాశి ఫలములు...



## మేషరాశి ఫలము

చూ, చే, చో, లా (అశ్విని 4 పా.)
లీ, లూ, లే, లో (భరణి 4 పా.)
అ (కృత్తిక 1 పా.)
ఆదాయం : 2
వ్యయం : 14
రాజపూజ్యం: 5
అవమానం: 7

సంవత్సరాది నుండి గురువు ద్వితీయమున మే 14 నుండి 3వ స్థాన సంచారము. శని ఈ సంవత్సరము 10,11,12 స్థానములలో సంచరించును. రాహువు 12వ ఇంట కేతువు 7వ ఇంట, జులై 21 నుండి 11వ ఇంట రాహువు 6వ ఇంట కేతువు సంచారము కలుగును.

గురు ఫలం : మనస్సుకు ఆనందము, కీర్తి ధనలాభము సర్వ విషయము లందు శుభ ఫలితములు కలుగుచుండుటయు ధర్మకార్యములు చేస్తారు. చివరి భాగంలో మనోవిచారము, బంధువిరోధములు, దరిద్రము, శరీరపీడ, ఉద్యోగ భంగము కలహములు కలుగును.

శని ఫలం : ప్రథమార్థంలో విచారము, వివిధ రూపముల కష్టములు, చేతి వృత్తియందు చిక్కులు, రెండవ అర్ధభాగము ధనలాభము సంతానప్రాప్తి సంతోషము ప్రయత్నకార్యములందు విజయము చివరి భాగములో అపకీర్తి, నిత్యకలహములు, అనారోగ్యము అశుభ ఫలితములుండును.

రాహువు ఫలం : సంవత్సర ప్రథమార్థంలో దరిద్రము, ధననష్టము, నేత్రరోగము, శత్రుమూల భయము, ద్వితీయార్థంలో నూతన వస్తుప్రాప్తి పశులాభం, భోజన సౌఖ్యము.

కేతువు ఫలం : ఆరవస్థానంలో కేతువు, సూక్ష్మబుద్ధి పరాక్రమం సర్వవిషయములందు శుభఫలితము లుండును. శత్రువులను జయిస్తారు. తర్వాత, వృథా త్రిప్పుట, కృషి మూలమున స్వల్పలాభముండును.

వ్యవసాయదారులకు : రెండు పంటలయందు కూడా కలసివచ్చును. కాని ఆదాయమును సమకూర్చుకొని విలువ చేయలేరు.

ఉద్యోగస్తులు : విధ్యుక్త ధర్మనిర్వహణలో చాలా జాగ్రత్తగా ఉండవలయును.

వ్యాపారస్తులు : సరకులు నిలువ చేసుకున్న వారికి అధిక లాభాలు వచ్చును.

రాజకీయాలు : చాలా కష్టపడవలయును. వ్యతిరేకత ఉండును.

విద్యార్థులు : విజయాలు పొందగలరు.

సూచన : అశ్విని వారు : సంకటహర చతుర్థి వ్రతం పాటించండి.
భరణి వారు : ప్రతి శుక్రవారం మేడిచెట్టు చుట్టూ 20 ప్రదక్షిణలు చేయండి.
కృత్తిక వారు : సూర్యాష్టకం పఠించండి.

---

## వృషభరాశి ఫలము

అ ఈ ఉ ఏ(కృతిక 2, 3, 4 పా)
ఓ, వా, వీ, వూ (రోహిణి 4 పా.)
వే, వో (మృగశిర 1, 2 పా.)
ఆదాయం : 11
వ్యయం :5
రాజపూజ్యం : 1
అవమానం : 3

ఈ సంవత్సరము గురువు జన్మమున మే 14 నుండి ద్వితీయ సంచారము, శని 10వ స్థానము మరియు 11వ స్థానములయందుండుట, రాహువు 11వ ఇంట, కేతువు 5వ ఇంట, జులై 21 నుండి రాహువు 10లో కేతువు 4వ స్థానసంచారముండును.

గురు ఫలం : గౌరవహాని, ప్రభుత్వ మూలక భయము, చేయువృత్తియందు చిక్కులు, బుద్ధిచాంచల్యము, ఆపదలు కలుగును. ద్వితీయ మందున్నపుడు ఆనందము, ధనలాభం, సర్వ విషయములందు శుభఫలితములు కలుగును. ధర్మకార్యములందాసక్తి పెరుగును.

శని ఫలం : వివిధ రూపముల కష్టములు కలుగును. పాపకార్యములందనురక్తి, సమస్త విషయములందు వ్యతిరేకఫలితములు కనబడును. 11లో సంచార సమయాన సంతానప్రాప్తి, సంతోషము, ఆరోగ్యము కలుగును. ప్రయత్నకార్యములు సఫలీకృతములగును.

రాహువు ఫలం : ఎల్లప్పుడు ఆనందము, భోజనసుఖము, పశులాభము, నూతనవస్తుప్రాప్తి, కష్టములు తొలగిపోవుట మొదలగు శుభఫలితములు కలుగును.

కేతువు ఫలం : అస్థిరబుద్ధి, స్త్రీమూలక కలహకారణములు, శరీరమున వాతము పెరుగుట, సంతానముతో విరోధము, ప్రభుత్వముతో సన్మానము, అకాల భోజనం.

వ్యవసాయదారులకు : ఋణబాధలనుండి బయటపడతారు. పట్టుదలతో పనిచేయవలసి ఉంటుంది. రెండవ పంట లాభించును.

ఉద్యోగస్తులు : మానసిక ఉత్సాహములు అంతంత మాత్రంగా ఉంటాయి. ఆర్థిక లాభముంటుంది.

వ్యాపారస్తులు : అభివృద్ధి కనిపించును. నాణ్యతను గుర్తించవలెను.

రాజకీయాలు : అధికార పదవులు వచ్చే అవకాశములు కలవు. ప్రజలలో తిరుగవలెను.

విద్యార్థులు : విదేశీ విద్యకు అవకాశములున్నవి. పూర్తి ప్రయత్నాలు చేయవచ్చు.

సూచన : కృత్తికవారు : సూర్యారాధన చేయండి, ఆదివారం మాంసాహారం మానండి.
రోహిణి వారు : తల్లితో సామరస్యంగా ఉండాలి.
మృగశిరవారు : కందులు మంగళవారం దానం చేయండి, క్యారెట్ ఆవుకు తినిపించండి

---

## మిథునరాశి ఫలము

కా, కీ (మృగశిర 3, 4 పా.)
కూ, ఘ, జ్ఞ, ఛా (ఆరుద్ర 4 పా.)
కే, కో, హా (పునర్వసు 1,2,3 పా.)
ఆదాయం : 14
వ్యయం :2
రాజపూజ్యం : 4
అవమానం : 3

ఈ సంవత్సరము గురువు 12వ మే 14 నుండి జన్మసంచారము, శని 9వస్థానములో మరియు 10వ స్థానములో, రాహువు 10వ ఇంట, కేతువు 4వ ఇంట, జులై 21 నుండి రాహువు 9వ స్థానము, కేతువు 3వ స్థాన సంచార ఫలితములు.

గురు ఫలం : శుభకార్యములకు ఖర్చులు, స్థానచలనము తరచు ప్రయాణములు ఆర్థిక ఇబ్బందులు, జన్మసంచారమువలన చేయు వృత్తులందు చిక్కులు, గౌరవము తగ్గుట ఆపదలు కలుగును.

శని ఫలం : వివిధరూప కష్టములు, ప్రయత్న కార్యములు చెడుట, అనారోగ్యము పాపకార్యములు చేయుటయందాసక్తి సమస్త విషయములందు వ్యతిరేకతలు కలుగును.

రాహువు ఫలం : భోజన సౌఖ్యము ఆనందము కష్టములు తొలగును. కార్యవిఘ్నములు కలుగును.

కేతువు ఫలం : అపకీర్తి మనస్థాపము, అస్థిరబుద్ధి స్త్రీ మూలక కలహములు ప్రయాణములు చేస్తుంటారు.

వ్యవసాయదారులకు : మిశ్రమఫలితములు పొందుతారు. ఆశించినంత ఆదాయము లభించదు. శ్రమకొద్దీ ఫలితములందును.

ఉద్యోగస్తులు : ఆకస్మిక బదిలీలుండవచ్చును. గృహములో మార్పులు జరిగే అవకాశమున్నది.

వ్యాపారస్తులు : జాయింటు వ్యాపారాలు తగవు, సరకులు నిలువ చేసుకొను వారికి పట్టిందల్లా బంగారమే.

రాజకీయాలు : కనీస పదవులు వచ్చే అవకాశములున్నవి. ధనము మంచినీళ్లవలె ఖర్చుపెడతారు. మీతో తిరిగే వారితో జాగ్రత్తగా ఉండవలెను.

విద్యార్థులు : సామాన్య ఫలితాలు, శ్రమకు తగిన ఫలితములురావు, చెడుసావాసాల వలన నష్టపోతారు.

సూచన : మృగశిర : అంగారక స్తోత్రాన్ని రోజూ 7సార్లు పఠించండి.
ఆర్ద్ర : నిమ్మకాయ దీపం శుక్రవారం అమ్మవారి గుడిలో పెట్టండి.
పునర్వసు : దత్తాత్రేయ స్తోత్రం చదవండి. గురువార నియమాలు పాటించండి.

---

## కర్కాటకరాశి ఫలము

హి (పునర్వసు 4 పా.)
హూ, హే, హో, డా (పుష్యమి 4 పా.)
డి డు డే డో ఆశ్లేష ( 1,2,3,4 )
ఆదాయం : 8
వ్యయం 2
రాజపూజ్యం: 7
అవమానం : 6

ఈ సంవత్సరము గురువు 11వ స్థానము మే 14 నుండి 12వ స్థాన సంచారములో, శని 8వ స్థానములో మరియు 9వ స్థాన సంచారము, రాహువు 9వ ఇంట, కేతువు 3వ స్థానము జులై 21 నుండి రాహువు 8వ స్థానము కేతువు రెండింట సంచారఫలితములుండును.

గురు ఫలం : సర్వకార్యములందు విజయము, సుఖజీవితం, మంత్రసిద్ధి, శత్రునాశనము కలుగును. మే 14 నుండి ద్వితీయార్ధములో స్థానచలనము తరచు ప్రయాణముల వలన ధననష్టము శు భకార్యాలకు ఖర్చు చేస్తారు.

శని ఫలం : ప్రజలచే విరోధములు, ఆకస్మిక అపాయములు, వివిధరూపముల కష్టములు, వృత్తి యందు భంగము కలుగుట, అనారోగ్యము, విచారమైన మనస్సు, పాపకార్యములు చేయుట యందాసక్తి కలుగుచుండును.

రాహువు ఫలం : కార్యవిఘ్నములు ధనము నిలువ ఉండకపోవుట, క్రూరజంతువులవలన భయము తరచుగా ప్రయాణములు ప్రభుత్వము నుండి ఇబ్బందులు, ప్రయత్న కార్యములు నెరవేరకుండుట మొదలగు అశుభఫలితములు జరుగును.

కేతువు ఫలం : వివిధ రూపాలలో ధనలాభమును కీర్తి ప్రజలలో పలుకుబడి పెరుగును. శుభఫలితములు కలుగును. సహోదరులతో కలహములు మనస్తాపము ప్రాప్తించును.

వ్యవసాయదారులకు : రెండు పంటలు విశేషముగా పండును. మంచి ఆదాయము కలుగుట వలన గతములో చేసిన అప్పులు తీర్చగలరు.

ఉద్యోగస్తులు : శ్రమకు తగిన ఫలితములు పొందగలరు. ప్రమోషన్తో కూడిన బదిలీలు జరుగుతాయి. స్థిరత్వము కలుగును.

వ్యాపారస్తులు : హోల్సేల్, రిటైల్ కూడా అనుకూలించును. ఏ వ్యాపారము చేసినా లాభములు వచ్చును.

రాజకీయాలు : ప్రజలలో మంచి గుర్తింపు పొందుతారు. ఎన్నికలలో విజయము సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితాలు వచ్చును.

విద్యార్థులు : చదువుపై శ్రద్ధతగ్గును. కావున శ్రద్ధ పెంచుకొని విశేష కృషి చేయవలెను.

సూచన : పునర్వసు వారు: గురు స్తోత్రములు పఠించాలి.
పుష్యమి వారు : అనాధలకు, వృద్ధులకు చేయూతనివ్వండి
ఆశ్రేష వారు : మేనమామను గౌరవించండి. బుధవారం గణపతిని అర్చించండి.

---

## సింహరాశి ఫలము

మా మీ ము మే (మఖ 4 పా) (1,2,3,4 )
మో ట టి టూ (పుబ్బ 4 పా) (1,2,3,4 .)
టే (ఉత్తర 1 పా.)
ఆదాయం : 11
వ్యయం : 11
రాజపూజ్యం : 3
అవమానం : 6

ఈ సంవత్సరము గురువు 10వ స్థానము మే 14 నుండి 11వ స్థాన సంచారము, శని 7 మరియు 8వ స్థాన సంచారము రాహువు 8వ ఇంట కేతువు 2వ స్థానమున జులై 21 నుండి రాహువు 7వ ఇంట కేతువు జన్మస్థాన సంచార ఫలితములు.

గురు ఫలం : సంవత్సరారంభమున వృధా ప్రయాస భయము, బంధుజనుల దూషించుట ధనధాన్య నష్టములు తర్వాత 11 స్థానసంచారము గౌరవము, కీర్తి పేరు ప్రతిష్టలు కలుగును. సర్వకార్యములందు సుఖముతో పాటు మంత్ర సిద్ధి కలుగును.

శని ఫలం : సంవత్సరమంతా పనులు చెడిపోవుట బంధుమిత్ర విరోధములు ఆకస్మిక ప్రమాదాలు, ప్రాణభయము వివిధ రూపముల కష్టములు వృత్తియందు చిక్కులు, మొదలగు అశుభఫలితము కలుగును.

రాహు ఫలం : తరచు ప్రయాణములు ప్రభుత్వ మూలక ఇబ్బందులు, పశునష్టాలు, ధనధాన్యనష్టములు త్రిప్పుట కార్యవిఘ్నములు కలుగును.

కేతువు ఫలం : సమాజములో పలుకుబడి పెరుగును. సర్వత్రా అనుకూలము ఉండును. కాని దేశసంచారము వలన అలిసిపోవుట అనారోగ్యము, కుటుంబ కలహములు కలుగును.

వ్యవసాయదారులకు : శ్రమ ఫలించును. గృహములో శుభకార్యములు చేస్తారు. అప్పులు తీర్చగలరు.

ఉద్యోగస్తులు : అధికారుల మన్ననలు పొందుతారు. ప్రయివేటు ఉద్యోగులు యజమానులచే గుర్తింపు పొందుతారు.

వ్యాపారస్తులు : గత సంవత్సరము కంటే బాగుంటుంది. బాగస్వాములమధ్య సఖ్యత ఉండును. స్థిరాస్తులు పెంచుకుంటారు.

రాజకీయాలు : ఆర్థికంగా నిలద్రొక్కుకుంటారు. అనేక నూతన కార్యాలు ప్రారంభించి అనేకుల మన్ననలు పొందుతారు.

విద్యార్థులు : జ్ఞాపకశక్తి పెరిగి మంచి మార్కులు సాధిస్తారు. ఎంట్రెన్స్ పరీక్షలందు ర్యాంకులు సాధిస్తారు.

సూచన : మఖ వారు : సంకటహర చతుర్థి వ్రతం ఆచరించండి.
పుబ్బ వారు : కొల్లాపూర్ అమ్మవారి దర్శనం చేయండి దద్ధోజనం శుక్రవారం అమ్మవారి గుడిలో పంచండి.
ఉత్తర వారు : సూర్యాష్టకం ప్రతిరోజు చదవండి.

---

## కన్యారాశి ఫలము

టో ప పి( ఉత్తర 2,3,4 )
పూ ష ణా ఠ ( హస్త 1,2,3,4)
పే పో (చిత్త 1,2, పా)
ఆదాయం : 14
వ్యయం :2
రాజపూజ్యం : 6
అవమానం : 6

ఈ సంవత్సరాది గురువు 9వ స్థానము మే 14 నుండి 10వ స్థాన ఫలము, శని 6వ స్థానము, 7వ స్థాన సంచార ఫలము, రాహువు 7వ ఇంట, కేతువు జన్మ స్థానము, జులై 21 నుండి రాహువు 6వ స్థానము కేతువు వ్యయ స్థాన సంచారముండును.

గురు ఫలం : ఆచారములందు శ్రద్ధ, గృహలాభం, భోజన సుఖము స్త్రీ సుఖముండును. రెండవ అర్ధభాగము, భయము ధననష్టము వృధాగా తిరుగుట జరుగును.

శని ఫలం : నూతన గృహనిర్మాణము బంధుమిత్రులరాక స్త్రీసుఖము సంతోషము, దూరదేశ ప్రయాణము, కుటుంబ చిక్కులు ఏర్పడును.

రాహు ఫలం : చేయు కృషిలో స్వల్ప లాభములు, చేతులకు కాళ్లకు వ్యాధి, శత్రువులపై విజయము భూ లాభము కలుగును.

కేతువు ఫలం : కలుగబోయే లాభాలకు అవాంతములు, నేత్రరోగము, తరచు ప్రయాణములు, కుటుంబంలో కలహములు కలుగును.

వ్యవసాయదారులకు : ఈ సంవత్సరము ఆర్థికముగా నిలద్రొక్కుకొనుట కష్టము, కొత్త అప్పులు చేస్తారు. రెండవ పంట ఫలించును.

ఉద్యోగస్తులు : అనుకూలంగా లేదు. అసంతృప్తి వి.ఆర్.ఎస్. తీసుకోవాలనే ఆలోచన వస్తుంది. సుదూరప్రాంతాలకు బదిలీలు.

వ్యాపారస్తులు : ఆశించినంత లాభాలు రావు. కాని నష్టాలు కూడా రావు. జాయింటు వ్యాపారాలకు ఇబ్బంది కలుగును.

రాజకీయాలు : గడ్డుకాలమనిపిస్తుంది. అకారణంగానిందారోపణలు ఎదుర్కొంటారు. ఏ పదవులు వచ్చే అవకాశం లేదు. జాగ్రత్తగా మెలగాలి.

విద్యార్థులు : చెడుసాహవాసాలు, ఇతర వ్యాంపకాల వలన మార్కులు తగ్గును. కాని కోరుకొన్న చోట్ల సీట్లు దొరుకును.

సూచన : ఉత్తర : తండ్రిని గౌరవించాలి ఆదరించాలి సూర్యనమస్కారాలు చేయాలి.
హస్త : తల్లిని బాగుగా చూసుకోవాలి, ప్రతిరోజు చందమామను చూసి నమస్కరించాలి.
చిత్త : సహోదరులతో కలిసిమెలిసి ఉండాలి. మంగళవారం సుబ్రహ్మణ్యస్వామిని పూజించాలి.

---

## తులారాశి ఫలము

రా రి (చిత్త 3,4 పా)
రూ రె రో త ( స్వాతి 1,2,3,4 పా)
తీ తూ తే (విశాఖ 1,2,3 పా)
ఆదాయం : 11
వ్యయం :5
రాజపూజ్యం : 2
అవమానం : 2

ఈ సంవత్సరము గురువు 8వ స్థానము మే 14 నుండి 9వ స్థాన సంచారము శని 5 మరియు 6వ స్థాన సంచారము రాహువు 6వ స్థానము కేతువు 12వ స్థానమున జులై 21 నుండి రాహువు 5వ స్థానము కేతువు 11వ స్థాన సంచార ఫలితములు.

గురు ఫలం : దొంగలవలన అగ్ని మూలమున భయము కలుగవచ్చును. అధైర్యము పెరుగును. హద్దులు మీరి ప్రవర్తిస్తారు. రెండవ అర్ధభాగము ధనలాభము, భోజన సుఖము స్త్రీ సుఖము పొందుతారు.

శని ఫలం : సంవత్సరాంభంలో చేస్తున్న పనులు నెరవేరవు, దాయాదులతో గొడవలు, నీచ స్త్రీల పరిచయము కష్టములుండును. రెండవ అర్ధభాగంలో నూతన గృహ నిర్మాణము, బంధుమిత్రుల సమాగమము, స్త్రీ సుఖము సంతోషముండును.

రాహు ఫలం : శత్రువులు వెనుకడుగు, సూక్ష్మ బుద్ధి పరాక్రమములు చూపెడతారు. తర్వాత సంతానంతో విరోధము, అకాల భోజనముంటుంది.

కేతువు ఫలం : వచ్చు లాభములకు ఆటంకములు కళ్లజబ్బులు రావచ్చు తరచు ప్రయాణాలు చేస్తారు. పశులాభము నూతన వస్త్ర ప్రాప్తి సుగంధ లాభములు కలవు.

వ్యవసాయదారులకు : మొదటి పంట కంటె రెండవపంట ఫలించును. అప్పులు చేయవలసి వచ్చును. కోళ్ల ఫారం వాళ్లు బాగుపడతారు.

ఉద్యోగస్తులు : అధికారుల అండదండలున్నా ప్రమోషన్లు రావు. చేతిదాకా వచ్చి జారిపోతాయి. శ్రమకు తగ్గ ఫలితం ఉండదు. నిరుత్సాహం తప్పదు.

వ్యాపారస్తులు : ఆశించినంత ఆదాయంరాదు. సరుకులు నిల్వ చేసినవారు నష్టపోతారు. రియల్ ఎస్టేట్వారు పర్వాలేదు.

రాజకీయాలు : రాణింపు ఉంటుంది. అవసరానికి సమయానికనుకూలంగా వ్యవహరించి ప్రజలలో గుర్తింపు పొందుతారు. పార్టీ పరంగా గుర్తింపు పొందుతారు.

విద్యార్థులు : చదువుపై శ్రద్ధ చూపెడతారు. కాని స్నేహితులచే కాలక్షేపం చేస్తారు. కోరినచోట సీట్లు పొందలేరు.

సూచన :
చిత్త వారు మంగళవార నియమాలు పాటించండి.
స్వాతి వారు : దుర్గాస్తోత్రం పారాయణ చేయండి.
విశాఖ వారు : దత్తాత్రేయ కవచం చదవండి.

---

## వృశ్చికరాశి ఫలము

తో (విశాఖ 4 పా.)
నా ని ను నే(అనురాధ 1 2.3,4 పా)
నో యా యి యు ( జేష్ఠ 1,2,3,4.పా)
ఆదాయం : 2
వ్యయం : 14
రాజపూజ్యం: 5
అవమానం : 2

ఈ సంవత్సరము గురువు 7వ స్థానము మే 14 నుండి 8వ స్థాన సంచారము శని 4వ మరియు 5వ స్థానము నందుండగా రాహువు 5, కేతువు 11వ స్థాన సంచారము జులై 21 నుండి రాహువు 4 కేతువు 10వ స్థానములో ఉండగా ఫలితాలు.

గురు ఫలం : ఆరోగ్యము తేజము, బలము అన్ని వ్యవహారాలలో జయము, అభీష్ట కార్యసిద్ధి, 8వ స్థాన సంచారము, దొంగలు, అగ్నివలన, ప్రభుత్వము వలన భయము అధైర్యము, కఠిన సంభాషణలు హద్దు మీరడం ఉంటుంది.

శని ఫలం : శరీర అనారోగ్యము, స్థానచలనము, ప్రయత్న కార్యములు నెరవేరవు. దాయాదుల గొడవలు నీచస్త్రీల పరిచయము వలన కష్టాలు.

రాహు ఫలం : సంతాన విరోధము, ప్రభుత్వ సన్మానాలు, అకాల భోజనం, అస్థిరబుద్ధి, స్త్రీ మూలక కలహాలు, తరచు ప్రయాణములు కలుగును.

కేతువు ఫలం : నూతన వస్త్రప్రాప్తి, వస్తుప్రాప్తి, సుగంధ లాభము, మనస్సు సంతోషము ఎల్లప్పుడు ఆనందం శరీర బలముండును. కష్టములు తొలగును.

వ్యవసాయదారులకు : పంట దిగుబడి బాగుండును. ఆదాయం బాగుగా ఉండి అప్పులు తీరుస్తారు. శుభకార్యాలు చేస్తారు.

ఉద్యోగస్తులు : అన్ని విధాల బాగుంది. ప్రమోషన్లు వస్తాయి. వాహనాలుకొంటారు. గృహనిర్మాణం చేస్తారు.

వ్యాపారులు : ఆశించిన మేర లాభాలు సంపాదిస్తారు. కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. జాయింటు వ్యాపారాలు అనుకూలిస్తాయి.

రాజకీయాలు : మహోన్నత కాలం ప్రజల ఆదరణ పేరు ప్రఖ్యాతలు ఏదోఒక నామినేటెడ్ పదవి పొందగలరు.

విద్యార్థులు : చదువు కాకుండా యితర వ్యాపకాలు పెరిగి బొటాబోటి మార్కులతో ఉత్తీర్ణులౌతారు.

సూచన : విశాఖ వారు దత్తాత్రేయ కవచం చదవండి.
అనురాధ వారు : పిప్పలాద శని స్తోత్రం చదవండి.
జ్యేష్ట వారు : విష్ణు సహస్ర నామాలు కనీసం బుధవారం పారాయణ చేయండి.

---

## ధనస్సురాశి ఫలము

యే యో బా భి( మూలా 1,2,3,4 పా)
బు ద బా డా(పూర్వషాడా 1,2,3,4 పా.)
బే (ఉత్తరాషాఢ 1 పా.)
ఆదాయం : 5
వ్యయం :5
రాజపూజ్యం : 1
అవమానం : 5

ఈ సంవత్సరము గురువు 6వ స్థానము మే 14 నుండి 7వ స్థానసంచారము శని 3 మరియు 4వ స్థానమున ఉండుట, రాహువు 4వ స్థానము, కేతువు 10వ స్థానము జులై 21 నుండి రాహువు 3వ స్థానము కేతువు 9వ స్థాన సంచార ఫలితము.

గురు ఫలం : దారా పుత్రులతో విరోధము, స్వజనులతో సరిపడకుండుట, దొంగలు, అగ్ని, ప్రభుత్వము వలన ఇబ్బందు, రెండవ అర్ధభాగము, ఆరోగ్యము, రాజకీయములు కలిసి వచ్చుట, కోరుకొన్న పనులు సభావుగా సాగును.

శని ఫలం : స్త్రీ సుఖము సంతోషము బుద్ధి బలము కలిసి ప్రయత్నకార్యములు ఫలించును. స్వగ్రామంలో సుఖంగా ఉంటారు. ద్వితీయార్ధము శరీర అనారోగ్యము, మనస్తాపము ఊహించని ఇబ్బందులు, సుఖములేకపోవుట ఉండును.

రాహు ఫలం : స్త్రీ మూలక కలహములు, అస్థిర బుద్ధి, అపకీర్తి, సోదరులతో కలహములు, కష్టములతో సహవాసము చేయవలసి వచ్చును.

కేతు ఫలం : ఎల్లప్పుడు ఆనందము, భోజన సుఖము, కష్టములు తొలగును. కాని కార్యవిఘ్నములు కలుగును. ధనధాన్య నష్టములు ప్రాప్తించును.

వ్యవసాయదారులకు : రెండవపంట అనుకూలించును. ఆదాయ వ్యయములు సమానముగా ఉండును.?

ఉద్యోగస్తులు : దూరప్రాంతాలకు బదిలీలు జరుగును. కుటుంబంలో సుఖముండును. నూతన వాహనాలు కొంటారు.

వ్యాపారస్తులు : అన్ని రకాల వ్యాపారులకు ఆశించినంత ఆదాయముండదు. ఆస్తులు అమ్మవలసి వస్తుంది.

రాజకీయాలు : ప్రజలలో విశ్వాసము పెంచుకొంటారు. ఏదో ఒక పదవి పొందుతారు. ఎన్నికలలో బోటాబోటి విజయము పొందుతారు.

విద్యార్థులు : అనుకూల సమయం. జ్ఞాపకశక్తి పెరిగి మంచి మార్కులు సాధిస్తారు. చదువుపై శ్రద్ధ పెరుగును.

సూచన : మూల వారు గణపతి ఆరాధన చేయవలయును.
పూర్వాషాఢ వారు : శుక్రవారం నాడు రాహుకాలంలో మేడిచెట్టు 20 సార్లు ప్రదక్షిణ చేయాలి.
ఉత్తరాషాఢ వారు : సూర్య నమస్కారములు చేయవలయును.

---

## మకరరాశి ఫలము

బో,జా,జీ (ఉత్తరాషాఢ 2,3,4 పా.)
జు జే జో ఖ(శ్రావణం 1,2,3,4.పా)
గా గి( ధనిష్ఠ 1,2 పా)
ఆదాయం : 8
వ్యయం : 14
రాజపూజ్యం : 4
అవమానం : 5

ఈ సంవత్సరము గురువు 5వ స్థానము మే 14 నుండి 6వస్థాన సంచారము శని 2 మరియు 3వ స్థాన సంచార ఫలితము రాహువు 3, కేతువు 9వ స్థానము జులై 21 నుండి రాహువు 2, కేతువు 8వ స్థాన సంచార ఫలితములుండును.

గురు ఫలం : చేయు వృత్తులయందు ఆశించిన ధనము అభివృద్ధి కుటుంబ సుఖము కలుగును. ద్వితీయార్ధములో భార్యా, సంతానముతో కలహములు, దొంగలు అగ్ని ప్రమాదాల వలన భయము కలుగును. ప్రభుత్వంతో భయముండును.

శని ఫలం : ఎల్లప్పుడూ ఏదో విచారము, వృధా కలహములు, ప్రయత్నకార్యములు సాగవు, పాప కార్యములు చేయుటలో ఆసక్తి కలుగును. తర్వాత అర్ధభాగము స్త్రీ సుఖము, సంతోషము, బుద్ధి బలము పెరిగి ఇష్టకార్యములన్ని సిద్ధించును. ఆరోగ్యము బాగుంటుంది.

రాహు ఫలం : ప్రారంభములో అపకీర్తి సహోదరులతో కలహములు, మనస్తాపము అశుభఫలితములు ద్వితీయార్థంలో ధనలాభం, శరీర బలము ప్రజలలో పలుకుబడి పెరిగి సర్వత్రా అనుకూలమగును.

కేతు ఫలం : సంవత్సరాంభములో నష్టములు కార్య విలంబము, విఘ్నములు కలుగును. ద్వితీయార్థంలో క్రూర జంతువులతో భయము, తరచు ప్రయాణములు ప్రయత్నకార్యములు చెడుటచే మనో విచారములుండును.

వ్యవసాయదారులకు : అనుకూలంగా ఉంది. మంచి దిగుబడి ఆదాయము బాగుంటుంది.

ఉద్యోగస్తులు : శ్రమకు తగ్గిన ఫలితముండును. మంచినీళ్లవలె డబ్బు ఖర్చగును. దూర బదిలీలతో ఇంటికి దూరంగా ఉండవలసివచ్చును.

వ్యాపారస్తులు : అన్ని రకాల వ్యాపారులు బాగుపడదురు. ఆదాయం బాగుంటుంది. కాని ప్రభుత్వ దాడులు ఉండవచ్చు. సరుకులు నిలువ చేయువారికి మంచి లాభాలు.

రాజకీయాలు : మహోన్నతంగా ఉంటారు. సేవా కార్యక్రమాల వలన మంచి పేరు సంపాదిస్తారు ప్రభుత్వంలో పదవి రావచ్చు.

విద్యార్థులు : జ్ఞాపకశక్తి పెరిగి పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారు. కోరుకొన్న కాలేజీలలో సీట్లు సంపాదిస్తారు.

సూచన : ఉత్తరాషాఢ వారు సూర్యుని ఆరాధన చేయుట మంచిది. శ్రవణం వారు : రోజూ చందమామను చూసి నమస్కరించాలి. సోమవారం బియ్యం దానం చేయండి.
ధనిష్ట వారు : సుబ్రహ్మణ్యస్వామి ఆరాధించండి.

---

## కుంభరాశి ఫలము

గూ,గే (ధనిష్ట 3,4 పా.)
గో,సా,సీ,సూ(శతభిష1,2,3,4పా.)
సే,సో,దా (పూర్వాభాద్ర 1,2,3పా.)
ఆదాయం : 8
వ్యయం : 14
రాజపూజ్యం: 7
అవమానం : 1

ఈ సంవత్సరము గురువు 4వ స్థానము మే 14 నుండి 5వ స్థానసంచారము. శని జన్మ మరియు 2వ స్థాన సంచారం రాహు 2 కేతువు 8వ స్థాన సంచారము జులై 21 నుండి రాహువు జన్మ సంచారము కేతువు 7వ స్థాన ఫలితములు.

గురు ఫలం : ప్రారంభంలో స్థిరత్వము లేకపోవుట అపకీర్తి, ధనవ్యయము, స్థానచలనము రెండవ అర్ధభాగంలో ధనలాభము, చేయువృత్తులందు అభివృద్ధి, కుటుంబ సుఖము కలుగును.

శని ఫలం : అపకీర్తి, మనోవిచారము, భయము, రోగము, బంధుమిత్ర విరోధము, దుఃఖము సంభవించును. వృధా కలహములు, ప్రయత్న కార్యములన్నియు చెడును. పాపకార్యములుచేయుటలో ఆసక్తి, జనవిరోధముండును.

రాహు ఫలం : ప్రారంభంలో ధనలాభము, ప్రజలలో మాట పలుకు ఒడితనము సర్వత్రా అనుకూలముగా ఉండును. కుటుంబ కలహములు, రోగము సదా నానావిధ కష్టములు ప్రాప్తించుట కలుగుసు.

కేతు ఫలం : తరచు ప్రయాణములు, ప్రభుత్వంతో ఇబ్బందులు, ప్రయత్న కార్యములు చెడుట, కృషిలో స్వల్ప ధనము రాబడి వ్యాధుల బారిన పడుట జరుగును.

వ్యవసాయదారులకు: రెండవపంట మాత్రము అనుకూలముగా ఉండును. అప్పులు తీర్చుకుంటారు.

ఉద్యోగస్తులు : అలసట శ్రమకు గుర్తింపురాదు, మనస్సు స్థిమితం ఉండదు. దూరప్రాంతాలకు బదిలీలు సెప్టెంబర్ తర్వాత అనుకూలముండును.

వ్యాపారస్తులు : బాగుగా ఉండును. ఆదాయము ఆశించినంత మేర కలుగును. సరకులు నిలువ చేసుకున్న వారికి రెట్టింపు లాభములు కలుగును. రాజకీయాలు : ప్రజలలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదిస్తారు. ఎన్నికలలో విజయం సాధిస్తారు. ప్రతి విషయంలో పైచేయి ఉంటుంది.

విద్యార్థులు: చదువుపై శ్రద్ధ పెరుగుతుంది. కాని కొన్ని సబ్జక్టులు మిగిలిపోవును. కోరుకొన్న సీటు కోరుకొన్న కాలేజీలో పొందలేరు.

సూచన : ధనిష్ట వారు : సుబ్రహ్మణ్యస్వామి అర్చన చేయండి.
శతభిష వారు : శుక్రవారం రాహుకాలంలో అమ్మవారి స్తోత్రము చేయండి.
పూర్వాభాద్ర : గురువుల సేవ చేయండి.

---




## మీనరాశి ఫలము

దీ (పూర్వాభాద్ర 4 పా.)
దు,శం,ఝా, థా(ఉత్తరాభాద్ర 1,2,3,4 పా.)
దే దో చ చి (రేవతి 1,2,3,4 పా)
ఆదాయం : 5
వ్యయం :5
రాజపూజ్యం : 3
అవమానం : 1

ఈ సంవత్సరము గురువు 3వ స్థానము మే 14 నుండి 4వ స్థాన సంచారము, శని 12వ స్థానము మరియు జన్మ శని సంచారముండును. రాహువు జన్మ కేతువు 7 సంచారము జులై 21 నుండి రాహువు 12 కేతువు 6వ స్థాన సంచార ఫలితములు.

గురు ఫలం : ప్రారంభంలో బంధువిరోధములు మనో విచారము ధరిద్రము, శరీరపీడ, ఉద్యోగ భంగము కలహములు జరుగును. ద్వితీయార్థంలో స్థిరత్వముండదు. అపకీర్తి స్థానచలనము జరుగును.

శని ఫలం : సేవకావృత్తితో జీవనము, సుఖముండదు. నిత్యము కలహములు, అనారోగ్యము భయము బంధుమిత్ర విరోధము దుఃఖము కలుగును.

రాహు ఫలం: రాబోవు ధనలాభమునకు ఆటంకములు నేత్రములకు రోగములు తరచు ప్రయాణములు, కుటుంబములో కలహములు ప్రాప్తించును. సహనము అన్నిటి నుండి కాపాడును.

కేతువు ఫలం : కష్టమెక్కువ ఫలితము తక్కువ కాళ్లకు వేళ్లకు వ్యాధి వృధాగా తిరుగుట, సూక్ష్మ బుద్ధితో సమస్యలను పరిష్కరించుకొంటారు. సర్వ విషయములందు శుభఫలితాలుండును.

వ్యవసాయదారులకు : మొదటి పంట బాగా పండును. రెండవ పంట అంత బాగుండదు. అయినా సాఫీగా సాగిపోవును.

ఉద్యోగస్తులు : ఆగష్టు వరకు అనుకూలము ప్రమోషనులు పొందుతారు. అధికారుల అనుగ్రహముంది. అపనిందలు శిక్షలపాలవవచ్చును.

వ్యాపారస్తులు : అన్ని రకాల వ్యాపారులకు మంచి కాలమే ఆగష్టు తర్వాత అనేక ఇబ్బందులు పడుతారు. సరుకులు నిలువ చేసిన వారికి అధిక లాభాలు పొందుతారు.

రాజకీయాలు : ఆగష్టువరకంతా బాగుగా లేదు. అంతావ్యతిరేకమే, తదుపరి పరిస్థితులు చక్కబడి అనుకూలించును. నామినేటెడ్ పదవులు ఇతరులకు పోవును.

విద్యార్థులు : చాలా బాగుంది మంచి ర్యాంకులు పొందుతారు. విదేశములకు చదువుకు వెళతారు.

సూచన :
పూర్వాభాద్ర వారు : దక్షిణామూర్తి స్తోత్రము చేయండి.
ఉత్తరాభాద్ర వారు : శనిస్తోత్రము పఠించండి. వృద్ధులకు సహకరించండి.
రేవతి వారు : విష్ణు సహస్రనామాలలో రేవతి స్తోత్రము పఠించండి.

---



దక్షిణామూర్తి జ్యోతిష్యాలయం
బ్రహ్మశ్రీ కొండోజు సాల్వాచార్యులు
జ్యోతిష్య వాస్తు పురోహిత
పంచాంగ సిద్ధాంతి
9666075431

